

నూతన పెన్షన్ మంజూరి పత్రలు పంపిణీ

కౌడిపల్లి నవంబర్ 17 ప్రజా జ్యోతి:

కౌడిపల్లి మండల కేంద్రంలో 59 నూతనంగా మంజూరి అయిన పెన్షన్ల పత్రాలను కౌడిపల్లి పంచాయితీ కార్యాలయంలో సర్పంచ్ చంద్రం కృష్ణ గౌడ్, కమిటీ సభ్యులు అధ్యర్యంలో మంగళవారం లబ్దిదాధులకు పంపిణీ చేశారు.

వివరాలు 2లో



బుధవారం 18 నవంబర్ 2026 www. praja jyothi news.com పేజీలు:10

నేడు మెదక్ నియోజకవర్గంలో 4,034 మందికి కొత్త చేయూత పింఛన్ల పంపిణీ





- ఎనిమిది మండలాలు, మున్సిపాలిటీల పరిధిలో అర్హుల ఎంపిక- ఇచ్చిన హామీలను అమలు చేస్తూ ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం:
- ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ రావు

నవంబర్17 మెదక్ జిల్లా బ్యూరో ప్రజాజ్యోతి :

మెదక్ నియోజకవర్గ ప్రజల సంక్షేమానికి మరో ముందడుగుగా కొత్తగా చేయూత పింఛన్లకు అర్హత సాధించిన లబ్ధిదారులకు నేడు మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు చేతుల మీదుగా పింఛన్లు పంపిణీ చేశారు మెదక్ జిల్లా పరిధిలోని 8 మండలాలు, మున్సిపాలిటీలలో మొత్తం 4034మంది కొత్త పింఛన్లకు అర్హత సాధించారు. వీరికి ప్రతినెలా మొత్తం రూ.96,02,544 పింఛన్ రూపంలో అందనుంది.

మండలాల వారీగా పింఛన్ల అర్హుల వివరాలు

1. హవేలీఘనాపూర్ మండలం -- 618 మంది

హవేలీఘనాపూర్ మండలంలో 618 మంది కొత్తగా చేయూత పింఛన్లకు అర్హత సాధించారు. అర్హులైన నిరుపేద కుటుంబాలకు ప్రభుత్వం ఆర్థిక భరోసా కల్పించడం అభినందనీయమని ఎమ్మెల్యే తెలిపారు. వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, ఇతర అర్హులైన వర్గాలకు సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.

వివరాలు 2లో

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం అమలుకు పకడ్బందీ ఏర్పాట్లు

- జిల్లాలోని ప్రతి అర్హత కుటుంబానికి రూ.5 లక్షల జీవిత బీమా వర్తించేలా చర్యలు- గ్రామ పంచాయతీలు, మున్సిపల్ వార్డుల వారీగా ప్రత్యేక శిబిరాల నిర్వహణలి- ఈనెల 19 నుంచి డిసెంబర్ 18 వరకు నాలుగు వారాల పాటు నమోదు ప్రక్రియ- అదనపు కలెక్టర్ నగేష్

నవంబర్17 మెదక్ జిల్లా బ్యూరో ప్రజాజ్యోతి :

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం అమలులో భాగంగా జిల్లాలోని అర్హులైన ప్రతి కుటుంబాన్ని గుర్తించి, ఎవరూ మిగిలిపోకుండా బీమా నమోదు ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించడం జరుగుతుందని లిఅదనపు కలెక్టర్ నాగేష్ తెలిపారు.

వివరాలు 2లో

రైతుల బాధలు ప్రభుత్వం పట్టించుకోదా..?

- ఎండిన పంటలు పరిశీలించిన తెలంగాణ రక్షణసేన నియోజకవర్గ ఇన్చార్జి
- దండే అపర్ణ , రైతు సంఘాల నాయకులు





నవంబర్17 మెదక్ జిల్లా బ్యూరో ప్రజాజ్యోతి :

రైతుల కష్టాలను తెలుసుకున్న తెలంగాణ రక్షణ సేన పార్టీ నాయకులుఎండుతున్న పంటలను పరిశీలించి, ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని డిమాండ్. చిలప్‌చేడ్ మండల పరిధిలోని ఫైజాబాద్, జగ్గంపేట గ్రామాలలో పంటలు ఎండిపోయి తీవ్ర ఇబ్బందులు పడుతున్న రైతులను తెలంగాణ రక్షణ సేన పార్టీ నాయకులు పరామర్శించారు. నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ దండె అపర్ణ , మెదక్ నియోజకవర్గ ఇన్చార్జ్ బట్టి అజయ్ క్షేత్రస్థాయిలో పర్యటించి రైతుల కష్టాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎండిపోయిన పంట పొలాలను పరిశీలించిన అనంతరం వారు మాట్లాడుతూ, ఆరు నెలలు కష్టపడి సాగు చేసిన పంటలు నీరందక ఎండిపోవడం అత్యంత బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. పంట నష్టపోయిన రైతులు ఎవరూ ఆందోళన చెందవద్దని, అధైర్యపడవద్దని వారు రైతులకు భరోసా కల్పించారు.

వివరాలు 2లో

నేడు మెదక్ నియోజకవర్గంలో 4,034 మందికి కొత్త చేయూత పింఛన్ల పంపిణీ

మొదటిపేజీ తరువాయి

2. మెదక్ మండలం -- 452 మంది

మెదక్ మండలంలో 452 మంది కొత్త పింఛన్లకు అర్హత పొందారు. ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పాలనకు ప్రాధాన్యత ఇస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

3. మెదక్ మున్సిపాలిటీ -- 606 మంది

మెదక్ మున్సిపాలిటీ పరిధిలో 606 మంది కొత్త పింఛన్లకు అర్హత సాధించడం సంతోషకరమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. పట్టణ ప్రాంతాల్లో నివసించే పేదలు, ఒంటరి మహిళలు, వితంతువులు, దివ్యాంగులకు పింఛన్లు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు. ప్రజల అవసరాలను గుర్తించి సంక్షేమ పథకాలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుంటుందని అన్నారు.

4. నిజాంపేట మండలం -- 257 మంది

నిజాంపేట మండలంలో 257 మంది కొత్తగా చేయూత పింఛన్లకు అర్హత సాధించారు. అర్హులైన పేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా ఆర్థిక భద్రత కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని ఎమ్మెల్యే తెలిపారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధితో పాటు పేద ప్రజల సంక్షేమానికి కూడా ప్రభుత్వం సమాన ప్రాధాన్యత ఇస్తోందని



పేర్కొన్నారు.

5. పాపన్నపేట మండలం -- 918 మంది

పాపన్నపేట మండలంలో అత్యధికంగా 918 మంది కొత్త పింఛన్లకు అర్హత సాధించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పాపన్నపేట మండలంలోని అర్హులైన పెద్ద సంఖ్యలో లబ్ధిదారులకు పింఛన్లు అందడం ఆనందకరమని తెలిపారు. పేద కుటుంబాలకు ప్రతినెలా అందే పింఛన్ ఆర్థికంగా ఎంతో తోడ్పడుతుందని, ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని అన్నారు.

6. రామాయంపేట మండలం -- 323 మంది

రామాయంపేట మండలంలో 323 మంది కొత్త పింఛన్లకు అర్హత సాధించారు. గ్రామీణ ప్రాంతాల్లోని నిరుపేదలు, వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులకు ఆర్థిక సహాయం అందించడం ద్వారా వారి జీవితాల్లో భరోసా కల్పించడమే ప్రభుత్వ సంకల్పమని ఎమ్మెల్యే తెలిపారు. సంక్షేమం, అభివృద్ధి రెండింటినీ సమన్వయం చేస్తూ ప్రభుత్వం ముందుకు సాగుతోందని పేర్కొన్నారు.

7. రామాయంపేట మున్సిపాలిటీ -- 142 మంది

రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలో 142 మంది కొత్త పింఛన్లకు అర్హత పొందారు. పట్టణంలోని అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా కృషి చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు. పేదల జీవన ప్రమాణాలను మెరుగుపరచడంలో చేయూత పింఛన్లు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు.

8. శంకరంపేట (ఆర్) మండలం -- 632 మంది

శంకరంపేట (ఆర్) మండలంలో 632 మంది కొత్త పింఛన్లకు అర్హత సాధించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఎలాంటి రాజకీయ వివక్ష లేకుండా సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందించడమే తమ ప్రభుత్వ విధానమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లోని పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పిస్తూ ప్రజల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు.

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం అమలుకు పకడ్బందీ ఏర్పాట్లు

మొదటిపేజీ తరువాయి

మంగళవారం కలెక్టరేట్ వీడియో సమావేశ మందిరంలో ఇందిరమ్మ జీవిత బీమా పథకాన్ని పగడ్బందీగా అమలు చేయడానికి ఎంపీడీవో కార్యాలయ టెక్నికల్ సిబ్బంది కి ఆన్లైన్ ఎంట్రీస్ ఈ డిస్టిక్ మేనేజర్ సందీప్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సుదీర్ఘంగా వివరించారుఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ నగేష్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ ఇందిరమ్మ జీవిత బీమా ఆన్లైన్ దరఖాస్తు నమోదును క్షుణ్ణంగా అవగాహన చేసుకోవాలని చెప్పారు. ప్రభుత్వం అమలు చేయనున్న ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ద్వారా ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల జీవిత బీమా రక్షణ కల్పించనున్నట్లు వెల్లడించారు. ప్రతి కుటుంబం నుంచి 18 నుంచి 59 సంవత్సరాల మధ్య వయసు కలిగిన ఒకరికి మాత్రమే బీమా వర్తిస్తుందని పేర్కొన్నారు. ఆధార్ కార్డులో నమోదైన పుట్టిన తేదీ ఆధారంగా అర్హత నిర్ణయించనున్నట్లు తెలిపారు. 1967 నవంబర్ 19 నుంచి 2008 నవంబర్ 18 మధ్య జన్మించిన వారు ఈ పథకానికి అర్హులని వివరించారు.ఈ నెల 19వ తేదీ నుంచి డిసెంబర్ 18వ తేదీ వరకు ఈనాలుగు వారాల పాటు గ్రామ పంచాయతీలు, మున్సిపల్ వార్డుల వారీగా ప్రత్యేక శిబిరాలు నిర్వహించి, నమోదు ప్రక్రియ పూర్తి చేయడంజరుగుతుందన్నారుజిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి జిల్లా స్థాయి అధికారులుగా పర్యవేక్షిస్తారన్నారు.నవంబర్ 19 నుంచి డిసెంబర్ 18 వరకు ప్రతిరోజూ ఉదయం 8 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు కలెక్టరేట్ కంట్రోల్ రూమ్‌లో 9490389880 హెల్ప్‌లైన్‌తో కూడిన పర్యవేక్షణ కేంద్రం పనిచేస్తుందని తెలిపారు.జిల్లాలోని 21 మండలాల పరిధిలో ఉన్న 490 గ్రామ పంచాయతీలతో పాటు మెదక్, రామాయంపేట , నర్సాపూర్, తూప్రాన్ మున్సిపాలిటీల పరిధిలోని ప్రతి వార్డులో ప్రత్యేక శిబిరం ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ప్రతి రోజు ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు, ఆదివారాలతో సహా శిబిరాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. రేషన్ కార్డు నంబరునే దరఖాస్తు నంబరుగా పరిగణిస్తారన్నారు. రేషన్ కార్డు లేని కుటుంబాలకు ప్రభుత్వం నిర్దేశించిన కోడ్ ఆధారంగా ప్రత్యేక గుర్తింపు సంఖ్య కేటాయించి నమోదు చేయనున్నారన్నారు.రేషన్ కార్డులో ఈ-కేవైసీ పెండింగ్‌లో ఉన్న కుటుంబాలు సంబంధిత రేషన్ షాపులో ఈ-కేవైసీ పూర్తి చేసుకోవాలని సూచించారు. శిబిరానికి బీమా పొందే వ్యక్తి స్వయంగా హాజరై తన వివరాలు, నామినీల వివరాలు అందించి, దరఖాస్తుపై సంతకం చేయడం తప్పనిసరి అని వివరించారు. ఇతరుల ద్వారా తీసుకొచ్చిన (లేదా) వేరే చోట సంతకం చేసిన దరఖాస్తులను స్వీకరించరాదని స్పష్టం చేశారు. బీమా పొందే వ్యక్తి ఆధార్ కార్డు ప్రతితో పాటు మొబైల్ నంబర్ అందించాలన్నారు. కుటుంబ సభ్యుల్లో ఒకరి కంటే ఎక్కువ మందిని నామినీలుగా పేర్కొంటే, ప్రతి ఒక్కరికి కేటాయించే వాటాను స్పష్టంగా నమోదు చేయాలన్నారు. నామినీ వివరాలు, వాటాల వివరాలను దరఖాస్తుపై సంతకం తీసుకునే ముందు చదివి వివరించడం జరుగుతుందని తెలిపారు.రేషన్ కార్డులో కుటుంబ సభ్యుల పేరు లేకపోతే, బీమా పొందే వ్యక్తి సంతకంతో ఆ వివరాలను దరఖాస్తులో నమోదు చేసుకోవచ్చన్నారు. పంచాయతీ కార్యదర్శి (లేదా) వార్డు అధికారి ధ్రువీకరించాలన్నారు. ఎంపీడీఓ (లేదా) మున్సిపల్ కమిషనర్ మాత్రమే తుది ధ్రువీకరణ చేయడం జరుగుతుందన్నారు.కుటుంబ వివరాలు అందుబాటులో లేకపోయినా, సవరణలు అవసరమైనా సంబంధిత వివరాలను ప్రత్యేక రిజిస్టర్‌లో నమోదు చేసి, సమస్య పరిష్కారమయ్యే వరకు పర్యవేక్షించడం జరుగుతుందన్నారు. అనారోగ్యం (లేదా) ఇతర కారణాలతో శిబిరానికి రాలేని స్థితిలో ఉన్న బీమా పొందే వ్యక్తుల వివరాలను నమోదు చేసి, తదుపరి చర్యల కోసం ఉన్నతాధికారులకు నివేదించాలన్నారు.

నూతన పెన్షన్ మంజూరి పత్రాలు పంపిణీ

మొదటిపేజీ తరువాయి

అనంతరం సర్పంచ్, కమిటీ మాట్లాడుతూ కౌడిపల్లి గ్రామానికి నూతనంగా 59 పెన్షన్స్ మంజూరి కావడం జరిగింది. అందులో భాగంగానే ఈరోజు లబ్ధిదారులకు మంజూరి పత్రాలు పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్వేత మల్లికార్జున్ గౌడ్, వార్డ్ సభ్యులు సందీప్ కుమార్, బొంతమ్మ, దేవేందర్, రమేష్, ప్రశాంత్, లక్ష్మి శరత్, నాయకులు భూమయ్య, దుర్గా గౌడ్,పుండరికం గౌడ్, కిషోర్ గౌడ్, మనోహర్, తదితరులు పాల్గొన్నారు.

రైతుల బాదలు ప్రభుత్వం పట్టించుకోదా..?

మొదటిపేజీ తరువాయి

ప్రభుత్వం వెంటనే స్పందించి నష్టపోయిన ప్రతి రైతుకు తగిన నష్ట పరిహారం అందించాలని, పంట నష్టపరిహారం చెల్లించి రైతులను ఆదుకోవాలని దండె అపర్ణ, బట్టి అజయ్ డిమాండ్ చేశారు. రైతుల పక్షాన తెలంగాణ రక్షణ సేన పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, వారి సమస్యల పరిష్కారం కోసం పోరాడుతుందని ఈ సందర్భంగా వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రక్షణ సేన పార్టీ నాయకులు, రైతు సంఘాల నాయకులు, మెదక్ సిటిజెన్ ఫోరమ్ అధ్యక్షుడు కొండల్ రెడ్డి, సిఐటియు (సి ఐ టి యు) మెదక్ జిల్లా కార్యదర్శి మల్లేశం, పి డి ఆనందం , స్థానిక పార్టీ కార్యకర్తలు, గ్రామ రైతులు పాల్గొన్నారు.



మండల టాపర్ కి శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్

తరుపున నగదు ప్రోత్సాహం

కౌడిపల్లి నవంబర్ 17 ప్రజా జ్యోతి:

1.'చదువుకో తెలంగాణ' కార్యక్రమంలో భాగంగా నగదు ప్రోత్సాహకం2. మండల టాపర్ వెల్మకన్న విద్యార్థిని శ్రీ నిఖిలకు రూ. 10 వేల చెక్కు అందజేత3. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఆర్థిక భరోసా అభినందనీయం: ఎస్సై నిరేష్. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద విద్యార్థులను ప్రోత్సహించేందుకు శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థ చేపట్టిన 'చదువుకో తెలంగాణ' కార్యక్రమం అభినందనీయమని కౌడిపల్లి ఎస్సై నిరేష్ అన్నారు. విద్యార్థుల ప్రతిభను గుర్తించి ఆర్థిక ప్రోత్సాహకాలు అందించడం వారి ఉన్నత చదువులకు ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు.కౌడిపల్లి మండలం వెల్మకన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన పదో తరగతి విద్యార్థిని శ్రీ నిఖిల 2025--26 విద్యా సంవత్సరంలో 549 మార్కులు సాధించి మండల టాపర్గా నిలిచింది. ఈ సందర్భంగా శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'చదువుకో తెలంగాణ' కార్యక్రమంలో భాగంగా ఆమెకు రూ. 10 వేల నగదు బహుమతిని చెక్కు రూపంలో అందజేశారు.అనంతరం 'చదువుకో తెలంగాణ' కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ను మెదక్ బ్రాంచ్ మేనేజర్లు రత్నాకర్, శ్రీనివాస్, ఎస్సై నిరేష్, గ్రామ సర్పంచ్ శివలీల సతీష్, మాజీ సర్పంచ్ కాజీపేట రాజేందర్ పాఠశాల



ప్రధానోపాధ్యాయురాలు సరోజిని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా బ్రాంచ్ మేనేజర్ రత్నాకర్ మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లోని నిరుపేద విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. పదో తరగతిలో ప్రతిభ కనబరిచిన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ప్రోత్సాహకాలు అందిస్తున్నట్లు వివరించారు.ఈ పథకం కింద మండల స్థాయి టాపర్కు రూ. 10 వేలు, నియోజకవర్గ స్థాయి టాపర్కు రూ. 1 లక్ష, జిల్లా స్థాయి టాపర్కు రూ. 2 లక్షలు, రాష్ట్ర స్థాయి మొదటి టాపర్కు రూ. 5 లక్షలు, రెండో టాపర్కు రూ. 3 లక్షల నగదు పురస్కారాలు అందజేస్తున్నట్లు



వెల్లడించారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు.ప్రభుత్వ పాఠశాలల్లో చదివి మంచి మార్కులు సాధించి తల్లిదండ్రులకు, చదువుకున్న పాఠశాలకు పేరు తీసుకురావాలని, భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మెదక్ బ్రాంచ్ డెవలప్మెంట్ ఆఫీసర్ రాయగిరి, ఏజెంట్లు మల్లేష్, భూపాల్రెడ్డి, తులసి, మాధవి, శైలజ, సుధాకర్, వెంకటేశం, నరేందర్, సల్మాన్, కృష్ణారావు, రవిగౌడ్, సాయిప్రసాద్, ప్రశాంత్, ఆంజనేయులు, ఉప సర్పంచ్ ప్రభు,పాఠశాల ప్రధానోపాధ్యాయులు సరోజ, ఉపాధ్యాయులు వెంకటేష్, చంద్రశేఖర్,మౌనిక, లింగమయ్య,సింహాచలం విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లలో జాప్యమెందుకు?

- రైతుల ధాన్యం కొనుగోలు చేయని కాంగ్రెస్ ప్రభుత్వం!

- కొనుగోలు కేంద్రం ప్రారంభించి.. లారీల రవాణా వేగవంతం చేయాలి.

- ఆర్డీవోతో ఫోన్లో మాట్లాడిన కంఠరెడ్డి తిరుపతిరెడ్డి.



నవంబర్ 17 మెదక్ జిల్లా బ్యూరో ప్రజాజ్యోతి :

నెల రోజులు గడుస్తున్నా ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించకపోవడం, రైతుల నుంచి ధాన్యం సేకరించకపోవడంపై అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేశారు. ఏడుపాయల నుంచి ఎర్రవెల్లి వరకు చేపట్టిన పాదయాత్రకు స్వాగతం పలికేందుకు వచ్చిన బీఆర్ఎస్ నాయకుడు కంఠరెడ్డి తిరుపతిరెడ్డిని శంకరంపేట మండలం గవ్వలపల్లి వద్ద రైతులు కలిసి తమ సమస్యలను వివరించారు.ఈ సందర్భంగా గవ్వలపల్లి ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రం ఇప్పటివరకు ప్రారంభం కాలేదని, లారీల కొరత కారణంగా ధాన్యం తరలింపు నిలిచిపోయిందని రైతులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. దీంతో వెంటనే స్పందించిన తిరుపతిరెడ్డి ఆర్డీవోతో ఫోన్లో మాట్లాడి రైతుల సమస్యలను వివరించారు. తక్షణమే ఐకేపీ కొనుగోలు



కేంద్రాన్ని ప్రారంభించడంతోపాటు ధాన్యం రవాణాకు సరిపడా లారీలను ఏర్పాటు చేసి కొనుగోళ్ల ప్రక్రియను వేగవంతం చేయాలని కోరారు.అనంతరం ఆయన మాట్లాడుతూ.. నెల రోజులుగా రైతులు ధాన్యం కొనుగోళ్ల కోసం ఎదురుచూస్తున్నా ప్రభుత్వం పట్టించుకోక పోవడం విచారకరమన్నారు. కొనుగోలు కేంద్రాలు ప్రారంభించకపోవడంతో రైతులు ప్రైవేటు వ్యాపారులకు తక్కువ ధరకు ధాన్యం విక్రయించాల్సిన దుస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు పండించిన ధాన్యం రోజుల తరబడి కల్లాల్లోనే ఉండిపోకుండా వెంటనే కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి, ధాన్యం సేకరణ చేపట్టాలని, లారీల ద్వారా మిల్లులకు తరలించేలా అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

గరీబోళ్లకు కాంగ్రెస్ చేయూత

- పోతంశెట్టిపల్లి గ్రామానికి 39 మందికి చేయూత పెన్షన్లు మంజూరు

- ఇచ్చిన మాటకు కట్టుబడి పెన్షన్ల మంజూరు

-- లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ కాపీల పంపిణీ

నవంబర్ 17 మెదక్ జిల్లా బ్యూరో ప్రజాజ్యోతి :

కొల్చారంమండలంలోనిపోతంశెట్టిపల్లి గ్రామానికి చెందిన 39 మంది అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వం చేయూత పింఛన్లు మంజూరు చేసింది. ఈ సందర్భంగా మంజూరైన పెన్షన్లకు సంబంధించిన ప్రొసీడింగ్స్ కాపీలను లబ్ధిదారులకుఅందజేశారు. గ్రామానికి ఒకేసారి 39 పెన్షన్లు మంజూరు కావడం పట్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి పుల్లబోయిన దుర్గేష్, మాజీ సర్పంచ్ గడ్డమిది నర్సింలు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా పుల్లబోయిన దుర్గేష్, గడ్డమిది నర్సింలు మాట్లాడుతూ పోతంశెట్టిపల్లి గ్రామ ప్రజల తరపున తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ కునర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.





అగ్రిగోల్డ్ బాధితుల వివరాల నమోదు వాయిదా

నవంబర్ 17 మెదక్ జిల్లా బ్యూరో ప్రజాజ్యోతి :

మెదక్ జిల్లాలో అగ్రిగోల్డ్ బాండ్లు కొనుగోలు చేసి బాధితులుగా ఉన్నవారి వివరాల నమోదు ప్రక్రియకు సంబంధించిన తదుపరి తేదీలను త్వరలో తెలియజేస్తామని జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, సోమవారం తెలిపారు.ఈ ప్రక్రియ ఎప్పుడు నిర్వహించనున్నారనే విషయాన్ని తదుపరి తేదీలను ఖరారు చేసిన అనంతరం తెలియజేస్తామని ఎస్పీ పేర్కొన్నారు.కావున అగ్రిగోల్డ్ బాధితులు తదుపరి తేదీల ప్రకటన కోసం వేచి ఉండాలని, తేదీలు ఖరారైన వెంటనే సంబంధిత వివరాలనుతెలియజేస్తామని ఎస్పీ తెలిపారు.



జవాబుదారి తనాన్ని పెంపొందించే లక్ష్యంతో సమాచార హక్కు చట్టం అవగాహన

- అదనపు కలెక్టర్ నగేష్



నవంబర్ 17 మెదక్ జిల్లా బ్యూరో ప్రజాజ్యోతి :

ప్రభుత్వ పరిపాలనలో పారదర్శకత , జవాబుదారీతనాన్ని మరింత పెంపొందించే లక్ష్యంతో సమాచార హక్కు చట్టంఅవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నామని అదనపు కలెక్టర్ నగేష్ పేర్కొన్నారు. మంగళవారం సమీకృత కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎం సి ఆర్ హెచ్ ఆర్ డి ఇన్స్టిట్యూట్ వారి ఆధ్వర్యంలో సమాచార హక్కు చట్టం (ఆర్.టి.ఐ యాక్ట్ , 2005) మెదక్ జిల్లా స్థాయిలో పౌర సమాచార, సహాయ పౌర సమాచార అధికారులకు 02 రోజుల ప్రత్యేక శిక్షణలను ఏర్పాటు చేశారు.మొదటిరోజు శిక్షణా కార్యక్రమాన్ని అదనపు కలెక్టర్ నగేష్ ముఖ్యఅతిథిగాపాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన



మాట్లాడుతూ.. సమాచార హక్కు చట్టం సామాన్య పౌరులకు ప్రభుత్వం అందించిన ఒక శక్తివంతమైన ఆయుధమని పేర్కొన్నారు. దరఖాస్తుదారులు కోరిన సమాచారాన్ని చట్ట నిబంధనల ప్రకారం నిర్ణీత గడువులోగా (సాధారణ సమాచారం 30 రోజుల్లోగా, ప్రాణ/స్వేచ్ఛకు సంబంధించిన సమాచారం 48 గంటల్లోగా) ఖచ్చితత్వంతో అందజేయాలని అధికారులకు సూచించారు. ఎటువంటి గోప్యతకు తావి వద్దని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎం సి హెచ్ ఆర్ డి శంకర్ ,వివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన పౌర సమాచారఅధికారులు, సహాయ పౌర సమాచార అధికారులు మరియు సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

చలో సిద్దిపేట సభను విజయవంతం చేయాలి

- నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి

నవంబర్ 17 మెదక్ జిల్లా బ్యూరో ప్రజాజ్యోతి :

ఈ నెల 19వ తేదీన సిద్దిపేటలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించనున్న భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా



ఆవుల రాజిరెడ్డి మాట్లాడుతూ.. నర్సాపూర్ నియోజకవర్గంలోని అన్ని మండలాలు, గ్రామాల నుంచి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు కలిపి సుమారు 5,000 మందితో భారీగా తరలివెళ్లనున్నట్లు తెలిపారు.ఈ బహిరంగ సభలో ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ కుటుంబభీమాకార్యక్రమాన్ని ఆవిష్కరించనున్నారని, ఈ కార్యక్రమం పేద, మధ్యతరగతి కుటుంబాలకు భరోసా కల్పించే దిశగా కీలక ముందడుగు కానుందని పేర్కొన్నారు.కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి, చలో సిద్దిపేట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



ఆవుల రాజిరెడ్డి కృషితో నాలుగు ప్రాంతాలకు నూతన పీఏసీఎస్‌ల ఏర్పాటు

- సంతోషం వ్యక్తం చేస్తున్న రైతులు నాయకులు

నవంబర్17 మెదక్ జిల్లా బ్యూరో ప్రజాజ్యోతి :

నర్సాపూర్ నియోజకవర్గ అభివృద్ధి, రైతుల సంక్షేమమే లక్ష్యంగా నర్సాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఆవుల రాజిరెడ్డి చేస్తున్న నిరంతర కృషికి మరో గుర్తింపు లభించింది.ఆవుల రాజిరెడ్డి ప్రత్యేక చొరవతో శివ్వంపేట మండలంలోని గోమారం, కొల్చారం మండలంలోని యనగండ్ల గ్రామాలతో పాటు నూతనంగా ఏర్పాటు అయిన మాసాయిపేట, చిలిపిచెడ్ మండలాలకు నూతన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల (పిఎసిఎస్) ఏర్పాటుకు ప్రభుత్వం అధికారికంగా నేడు ప్రకటన విడుదల చేసింది.ఈ నిర్ణయంతో ఆయా ప్రాంతాల రైతులకు వ్యవసాయ రుణాలు, ఎరువులు, విత్తనాలు తదితర వ్యవసాయ సేవలు మరింత చేరువ కానున్నాయి. రైతులకు స్థానికంగానే సహకార సేవలు అందుబాటులోకి రావడంతో వ్యవసాయ రంగానికి మరింత మేలుచేకూరనుంది.రైతుల



అవసరాలను గుర్తించి, వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్న ఆవుల రాజిరెడ్డి కి ఆయా ప్రాంతాల రైతులు, ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలుతెలియజేస్తున్నారు.రైతు సంక్షేమమే లక్ష్యం.. నర్సాపూర్ అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్న ప్రజల నాయకుడిగా నియోజకవర్గంలో మంచి పేరు ప్రఖ్యాతులు ప్రజల నుండి పొందుతున్నాడని ఆయా మండలాల రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ నూతన పిఎసిఎస్ ల ఏర్పాటుసందర్భంగా అభినందనలు తెలియజేస్తున్నారు.

పేదల జీవితాల్లో కొత్త వెలుగులు..

ప్రజాప్రభుత్వం "చేయూత"

- పేదల కళ్లలో ఆనందం.. ప్రజాప్రభుత్వ సంక్షేమం - మెదక్ నియోజకవర్గంలో

ఘనంగా చేయూత పింఛన్ల పంపిణీ- కొత్తగా మంజూరైన పింఛన్లను లబ్ధిదారులకు అందజేసిన

- ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు









రామాయంపేట పట్టణం, మండలంలో పింఛన్ల పంపిణీ

నవంబర్ 17 మెదక్ జిల్లా బ్యూరో ప్రజాజ్యోతి :

పేదల జీవితాల్లో కొత్త వెలుగులు.. నింపాలనే ఉద్దేశంతో ప్రజాప్రభుత్వం "చేయూత"పింఛన్ల కార్యక్రమాన్ని పటిష్టంగా అమలు చేస్తున్నామని మెదక్ నియోజకవర్గ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు తెలిపారు. నియోజకవర్గంలో అర్హులైన పేదలకు సామాజిక భద్రత కల్పించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న చేయూత పింఛన్ల పంపిణీ కార్యక్రమాలు మంగళవారం ఘనంగా జరిగాయి. లిమెదక్ నియోజకవర్గ శాసన సభ్యులు డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావులి స్వయంగా పలు మండలాలు,గ్రామాలు, మెదక్ పట్టణంలో నిర్వహించిన కార్యక్రమాల్లో పాల్గొని నూతనంగా మంజూరైన చేయూత పింఛన్లను లబ్ధిదారులకు అందజేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు మాట్లాడుతూ.పేదల కళ్లలో ఆనందం.. చూడాలనే ఉద్దేశంతో ప్రజాప్రభుత్వ సంక్షేమం మెదక్ నియోజకవర్గంలో ఘనంగా చేయూత పింఛన్ల పంపిణీ కార్యక్రమం చేపట్టామన్నారు. పేదలు, వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలకు ఆర్థిక భరోసా కల్పించడమే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాల ఫలాలు అందించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. పింఛన్లు కేవలం ఆర్థిక సహాయం మాత్రమే కాకుండా నిరుపేద కుటుంబాలకుఆత్మగౌరవంతో జీవించేందుకు తోడ్పడే భరోసా అని పేర్కొన్నారు.నార్సింగి మండలంలో పింఛన్ల పంపిణీ చేశారు.

నార్సింగి మండలంలో 86 చేయూత పెన్షన్ పంపిణీ

నార్సింగి మండలంలోని నాలుగు గ్రామాలకు సంబంధించిన 86 నూతన చేయూత పింఛన్ లబ్ధిదారులకు రైతు వేదికలో ఎమ్మెల్యే పింఛన్ మంజూరు పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో నివసించే పేదలు, వృద్ధులు, దివ్యాంగులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సహాయం అందేలా కృషి చేస్తానని తెలిపారు.

రామాయంపేట పట్టణంలోని బాలాజీ ఫంక్షన్ హాల్‌లో రామాయంపేట పట్టణం,142 మండల పరిధిలోని 323 నూతన చేయూత పింఛన్ లబ్ధిదారులకు పింఛన్ మంజూరు పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వృద్ధాప్యంలో కుటుంబాలపై ఆర్థిక భారం పడకుండా, పేదలకు నెలనెలా ఆర్థిక సహాయం అందించడం ప్రభుత్వ బాధ్యతగా భావిస్తున్నామని పేర్కొన్నారు. ప్రజల అవసరాలను గుర్తించి సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు.

నిజాంపేట మండలంలో చేయూత పింఛన్లు పంపిణి

నిజాంపేట మండలానికి చెందిన 257 నూతన పింఛన్ లబ్ధిదారులకు రేణుక ఫంక్షన్ హాల్‌లో పింఛన్ మంజూరు పత్రాలను అందజేశారు.ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం అందించే చేయూత పింఛన్లు నిరుపేద కుటుంబాలకు ఎంతో ముఖ్యమైన ఆర్థిక ఆధారమని, అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందించేందుకు ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మరియు కాంగ్రెస్ నాయకులు, మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.



సదాశివపేట 1వ వార్డులో ఘనంగా ఆసరా పింఛన్ కార్డుల పంపిణీ

సంగారెడ్డి ప్రజా జ్యోతి ప్రతినిధి:

సదాశివపేట పట్టణంలో అర్హులైన మహిళలకు తెలంగాణ ప్రభుత్వ ఆసరా పింఛన్ కార్డుల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. 1వ వార్డు కౌన్సిలర్ ఫణి కృష్ణ లబ్ధిదారులకు ఈ కార్డులను అందజేశారు.?తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేద మహిళల సంక్షేమం కోసం అమలు చేస్తున్న వితంతు మరియు ఒంటరి మహిళల పింఛన్ పథకం కింద కొత్తగా మంజూరైన కార్డులను సదాశివపేట 1వ వార్డు కౌన్సిలర్ ఫణి కృష్ణ పంపిణీ చేశారు. వార్డు పరిధిలోని అర్హులైన లబ్ధిదారుల అందరికీ , ఆయా పత్రాలను స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ ఫణి కృష్ణ మాట్లాడుతూ... ఆర్థికంగా వెనుకబడిన మహిళలకు అండగా నిలవడమే ప్రధాన లక్ష్యమని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం నుంచి సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. పింఛన్ కార్డులు అందుకున్న మహిళలు ప్రభుత్వానికి, కౌన్సిలర్ ఫణి కృష్ణకు కృతజ్ఞతలు తెలిపారు.

13వ వార్డులో వితంతు, ఒంటరి మహిళలకు పింఛన్ కార్డుల పంపిణీ

సంగారెడ్డి ప్రజా జ్యోతి ప్రతినిధి:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా ప్రజాప్రతినిధులు కృషి చేస్తున్నారు. తాజాగా, సదాశివపేట 13వ వార్డు పరిధిలో అర్హులైన మహిళలకు వితంతు మరియు ఒంటరి మహిళల పింఛన్ కార్డుల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది.?తెలంగాణ ప్రభుత్వం పేద మరియు నిస్సహాయ మహిళలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు మంజూరు చేసిన వితంతు పింఛన్లు, ఒంటరి మహిళల పింఛన్లకు సంబంధించిన కార్డులను 13వ వార్డు కౌన్సిలర్ ఎర్ర విశాలి నాగరాజ్ గౌడ్ లబ్ధిదారులకు అందజేశారు.?వార్డులోని అర్హులైన మహిళలను గుర్తించి, వారికి ప్రభుత్వ ఫలాలు నేరుగా అందేలా కౌన్సిలర్ చొరవ తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ప్రభుత్వం అందిస్తున్న ఈ పింఛన్లు ఆర్థికంగా వెనుకబడిన మహిళలకు ఎంతో ఆసరాగా నిలుస్తాయని తెలిపారు. వార్డు అభివృద్ధితో పాటు అర్హులైన ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు అందేలా నిరంతరం కృషి చేస్తానని ఆమె హామీ ఇచ్చారు.?తమకు పింఛన్ కార్డులు మంజూరు చేయించడంపై లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేస్తూ, కౌన్సిలర్ ఎర్ర విశాలి నాగరాజ్ గౌడ్ కి మరియు రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, వార్డు ప్రజలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



శ్రీ ఏడుపాయల దుర్గామాత ఆలయానికి వివిధ టెండర్ల ద్వారా దాదాపు మూడు కోట్ల ఆదాయం

నవంబర్17 మెదక్ జిల్లా బ్యూరో ప్రజాజ్యోతి :

సోమవారం శ్రీ ఏడుపాయల వనదుర్గ భవాని దేవస్థానం కార్యాలయంలో ఒక్క సంవత్సరం కాల పరిమితి గాను సీల్ టెండర్ కం బహిరంగ వేలం నిర్వహించడం జరిగింది, 1. దేవస్థానం వద్ద కొబ్బరికాయలు అమ్ముకునే హక్కు (1,21,10,000/-) 1కోటి 21లక్షల 10వేల రూపాయలుకు/- డి.లింగోజి మెదక్ హక్కు పొంది ఉన్నారు, 2. దేవస్థానం వద్ద ఒడిబియ్యం పోగు చేసుకునే హక్కు (1,13,10,000/-) 1కోటి 13లక్షల10వేలరూపాయలుకు/- ఎస్.బాలరాజ్ నాగ్సన్ పల్లి హక్కు పొంది ఉన్నారు, 3.దేవస్థానం వద్ద పూజా సామాగ్రి అమ్ముకునే హక్కు (34,50,000/-) 34లక్షల 50వేల రూపాయలుకు/- బి నరస గౌడ్ నాగ్సన్ పల్లి హక్కు పొంది ఉన్నారు, 4. పాదరక్షకులు భద్రపరచు స్థలం (7,30,000/-) 7లక్షల 30వేల రూపాయలకు/- ఎం దుర్గ గౌడ్ నాగ్సన్ పల్లి హక్కు పొంది ఉన్నారు, మిగతా టెండర్లు టెండర్దారులు ఆసక్తి చూపనందున వాయిదా వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈ ఓ మఠం వీరేశం , మెదక్ జిల్లా పర్యవేక్షకులు రంగారావు , దేవస్థానం సిబ్బంది, మరియు టెండర్దారుల పాల్గొన్నారు.





నెల రోజులుగా వడ్ల కొనుగోళ్లు నిలిపివేత.. రైతుల రాస్తారోకో!

గన్నీ బ్యాగులు, లారీలు లేవంటూ కొనుగోళ్లకు బ్రేక్..

ఎండలో ఎండిపోతున్న ధాన్యం

అందోల్, నవంబర్ 17 (ప్రజాజ్యోతి):

ధాన్యం కొనుగోళ్లలో జాప్యంతో అన్నదాతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. నెల రోజులుగా కొనుగోలు కేంద్రంలో వడ్ల తూకం వేయడం లేదని ఆరోపిస్తూ సంగారెడ్డి జిల్లా పుల్కల్ మండల కేంద్రంలో రైతులు రోడ్డెక్కారు. వివిధ గ్రామాల నుంచి పుల్కల్ కొనుగోలు కేంద్రానికి ధాన్యం తీసుకొచ్చిన రైతులు, గన్నీ బ్యాగులు లేవని, లారీలు అందుబాటులో లేవని సిబ్బంది









చెబుతూ కొనుగోళ్లు నిలిపివేశారని ఆవేదన వ్యక్తం చేశారు.రోజుల తరబడి ధాన్యం కొనుగోలు కేంద్రంలోనే పడిఉండటంతో ఎండకు వడ్లు ఎండిపోతున్నాయని, అకాల వర్షాలు వస్తే తమ పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. అధికారుల నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ ప్రధాన రహదారిపై బైఠాయించి రాస్తారోకో చేపట్టారు. దీంతో ధాన్యం లారీలతో పాటు ఇతర వాహనాలు నిలిచిపోయి రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది.సమాచారం అందుకున్న తహసీల్దార్ కృష్ణ సంఘటనా స్థలానికి చేరుకుని రైతులతో మాట్లాడారు. జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారులతో ఫోన్‌లో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. వెంటనే ధాన్యం కొనుగోళ్లు ప్రారంభిస్తామని భరోసా ఇవ్వడంతో రైతులు ఆందోళన విరమించారు.హామీలతో సరిపెట్టకుండా కొనుగోళ్లు నిరంతరాయంగా కొనసాగించాలని, గన్నీ బ్యాగులు, లారీల కొరత లేకుండా చూడాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. పండించిన పంటను అమ్ముకోవడానికి రోజుల తరబడి రోడ్లపై పడిగాపులు కాయాల్సిన పరిస్థితి రాకుండా అధికారులు శాశ్వత చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికీ చేయూత పింఛన్లు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

- మంత్రి దామోదర్ రాజనర్సింహ

- మునిపల్లి, రాయికోడ్ మండలాల్లో 1,213 మందికి నూతన పింఛన్ల మంజూరు పత్రాల పంపిణీ













సంగారెడ్డి నవంబర్ 17 (ప్రజా జ్యోతి):

అర్హులైన ప్రతి ఒక్కరికీ చేయూత పింఛన్లు అందించి పేద కుటుంబాలకు సామాజిక భద్రత కల్పించడమే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు.మంగళవారం అందోల్ నియోజకవర్గంలోని మునిపల్లి మండల కేంద్రంలో ఎస్ఆర్ఆర్ గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన చేయూత నూతన పింఛన్ల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్‌తో కలిసి మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మునిపల్లి, రాయికోడ్ మండలాలకు చెందిన లబ్ధిదారులకు పింఛన్ల మంజూరు పత్రాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పింఛన్ అంటే కేవలం ఆర్థిక సహాయం మాత్రమే కాదని, వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలు తదితర అర్హులైన వర్గాలకు ఆత్మవిశ్వాసం, భరోసా కల్పించే సామాజిక భద్రత అని పేర్కొన్నారు. రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ ధ్యేయమని స్పష్టం చేశారు.మునిపల్లి మండలంలో 629 మందికి, రాయికోడ్ మండలంలో 584 మందికి కలిపి మొత్తం 1,213 మందికి నూతనంగా చేయూత పింఛన్లు మంజూరు చేసినట్లు జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. జిల్లావ్యాప్తంగా 18,591 నూతన పింఛన్లు మంజూరైనట్లు వెల్లడించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన చివరి లబ్ధిదారునికి చేరేలా అధికారులు కృషి చేయాలని సూచించారు.

60 గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు

అందోల్ నియోజకవర్గంలోని 60 గ్రామాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నామని మంత్రి తెలిపారు. ప్రతి గ్రామానికి మెరుగైన రహదారి సౌకర్యాలు కల్పించడంతో పాటు మునిపల్లి, కంకోల్, సింగీతం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో 24 గంటల అత్యవసర వైద్య సేవలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. వైద్యులు, అంబులెన్సులు నిరంతరం అందుబాటులో ఉండాలని సూచించారు.బుదేరా మహిళా కళాశాలలో అదనపు గదులు, మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వ నిధులతో పనులు చేపడుతున్నామని, సీఎస్ఆర్ నిధుల ద్వారా కూడా కళాశాల అభివృద్ధికి కృషి చేస్తున్నామని తెలిపారు. సింగూరు బ్యాక్‌వాటర్ ప్రాంతంలో రవాణా సౌకర్యాలు మెరుగుపరిచి పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయడం ద్వారా స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించవచ్చన్నారు.

మహిళా సాధికారతకు ప్రాధాన్యత

మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసి కోటీశ్వరులుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి పేర్కొన్నారు. స్వయం సహాయక సంఘాలకు ఆర్థిక సహకారం అందిస్తూ మహిళలు పెట్రోల్ బంకులు, ఇందిరమ్మ క్యాంటీన్లు తదితర వ్యాపార రంగాల్లో రాణించేలా ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. సంఘాల సభ్యులు తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లిస్తే వడ్డీని ప్రభుత్వమే భరిస్తుందని వివరించారు.

19 నుంచి ఇందిరమ్మ కుటుంబ జీవన బీమా దరఖాస్తులు

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేయనున్న ఇందిరమ్మ కుటుంబ జీవన బీమా పథకానికి ఈ నెల 19వ తేదీ నుంచి దరఖాస్తుల స్వీకరణ, వివరాల నమోదు ప్రక్రియ ప్రారంభం కానుందని మంత్రి, కలెక్టర్ తెలిపారు. 18 నుంచి 59 ఏళ్ల వయసు కలిగిన అర్హులకు ఈ పథకం వర్తిస్తుందని, ప్రతి కుటుంబంలో ఒకరికి రూ. 5 లక్షల వరకు బీమా సౌకర్యం కల్పించనున్నట్లు వివరించారు. దరఖాస్తుదారులు రేషన్ కార్డు, ఆధార్ కార్డు వివరాలను అందజేయాలని సూచించారు. గ్రామ పంచాయతీలు, ఎంపీడీవో కార్యాలయాలు, మున్సిపల్ వార్డుల పరిధిలో దరఖాస్తుల స్వీకరణతో పాటు ఆన్‌లైన్‌లో వివరాల నమోదు చేపట్టనున్నట్లు తెలిపారు.

ప్రజలకు సేవ చేయడమే తన రాజకీయ ప్రస్థానంలో ప్రధాన లక్ష్యమని మంత్రి దామోదర్ రాజనర్సింహ పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పాండు, నియోజకవర్గ ప్రత్యేక అధికారి జగదీశ్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ రామాచారి, అదనపు జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సూర్యారావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య, ఆయా మండలాల తహసీల్దార్లు, ఎంపీడీవోలు, గ్రామ సర్పంచులు, మహిళా సర్పంచులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, నూతన పింఛన్ లబ్ధిదారులు పాల్గొన్నారు.

సిద్దిపేటలో సీఎం బహిరంగ సభను విజయవంతం చేయండి

- కాంగ్రెస్ పార్టీ నాయకులు

- అజీజ్ ఖురేషి

హత్నూర 17 నవంబర్ (ప్రజాజ్యోతి)

హత్నూర మండల కాంగ్రెస్ పార్టీ నాయకులకు,కార్యకర్తలకు, అనుబంధ సంఘాల సభ్యులకు మరియు ప్రజలకు హృదయపూర్వక విజ్ఞప్తి.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి తేదీ 19-11-2026 (గురువారం) సాయంత్రం 5:00 గంటలకు సిద్దిపేటలో నిర్వహించనున్న భారీ బహిరంగ సభకు ముఖ్య అతిథిగా విచ్చేస్తున్నారు.ప్రజా ప్రభుత్వంలో రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు,అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించడంతో పాటు,ఉమ్మడి మెదక్ జిల్లా అభివృద్ధికి సంబంధించి ముఖ్యమంత్రి కీలక సందేశాన్ని అందించనున్నారు.ఈ చారిత్రాత్మక బహిరంగ సభను నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి నాయకత్వంలో అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉంది. కావున హత్నుర మండలంలోని ప్రతి గ్రామం నుండి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, యువజన, మహిళా,ఎన్ఎస్యూఐ (చీఖ×),మైనార్టీ బిసి,ఎస్సీ ఎస్టీ,కిసాన్ కాంగ్రెస్ కార్యకర్తలు మరియు అభిమానులు పెద్ద ఎత్తున సిద్దిపేటకు తరలిరావాలని విజ్ఞప్తి.



సంగారెడ్డిలో డీజేఎఫ్ IIవ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలి

- హత్నూర మండల్ (ణజీఖీ) అధ్యక్షులు మద్దెల పోచన్న

- ప్రధాన కార్యదర్శి పరమేశుల కిష్టయ్య పిలుపునిచ్చారు





హత్నూర 17నవంబర్ (ప్రజాజ్యోతి)

మండల పరిధిలోని దౌల్తాబాద్ లో మంగళవారం నాడు విలేకరుల సమావేశంలో డీజేఎఫ్ హత్నూర మండల అధ్యక్షులు మద్దెల పోచన్న ప్రధాన కార్యదర్శి పరమేశుల కిష్టయ్య మాట్లాడుతూ రేపు జరిగే 18న సంగారెడ్డిలోని జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించనున్న దళిత జర్నలిస్టుల ఫోరం 11వ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయడానికి ఉమ్మడి మెదక్ జిల్లా జర్నలిస్టులందరూ పెద్దఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. అంతేకాకుండా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న దళిత జర్నలిస్టుల సమస్యలు, హక్కులు, భవిష్యత్తు కార్యాచరణపై చర్చించేందుకు రాష్ట్ర మహాసభలు కీలక వేదికగా నిలవనున్నాయని తెలిపారు.దళిత జర్నలిస్టులు వృత్తిపరంగా ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారంతో పాటు వారికి తగిన భద్రత, గౌరవం, సామాజిక న్యాయం కల్పించాల్సిన అవసరం ప్రభుత్వానిదే బాధ్యతగా ఉందన్నారు.జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు, హెల్త్ కార్డులు అందించాలని, ప్రైవేట్ పాఠశాలల్లో జర్నలిస్టుల పిల్లలకు ఉచిత విద్య కల్పించాలని,అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు,ఇళ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ అంశాలతో పాటు దళిత జర్నలిస్టుల సంక్షేమం,హక్కుల పరిరక్షణకు సంబంధించిన పలు కీలక అంశాలను రాష్ట్ర మహాసభల్లో చర్చించి, భవిష్యత్తు ఉద్యమ కార్యాచరణకు అనుగుణంగా తీర్మానాలు చేయనున్నట్లు వివరించారు.దళిత జర్నలిస్టులు ఎదుర్కొంటున్న ఆర్థిక ఇబ్బందులు,వృత్తిపరమైన సమస్యల పరిష్కారానికి సంఘటిత పోరాటం అవసరమని పేర్కొన్నారు. జర్నలిస్టులందరూ ఐక్యతతో ముందుకు సాగినప్పుడే హక్కుల సాధన సాధ్యమవుతుందని అన్నారు.డీజేఎఫ్ రాష్ట్ర మహాసభలకు ఉమ్మడ?

క్యాన్సర్ నివారణపై మహిళలకు అవగాహన అవసరం

బ్రెస్ట్ క్యాన్సర్, సర్వైకల్ క్యాన్సర్‌పై అప్రమత్తంగా ఉండాలి



కల్వకుర్తి, నవంబర్ 17, ప్రజాజ్యోతి:

మహిళలు బ్రెస్ట్ క్యాన్సర్ (రొమ్ము క్యాన్సర్), సర్వైకల్ క్యాన్సర్ (గర్భాశయ ముఖద్వార క్యాన్సర్) పట్ల అవగాహన పెంపొందించుకోవాలని నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి సూచించారు. పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మహిళల ఆరోగ్య పరిరక్షణకు క్యాన్సర్‌పై అవగాహన ఎంతో అవసరమన్నారు.క్యాన్సర్‌ను ప్రాథమిక దశలోనే గుర్తిస్తే మెరుగైన చికిత్స పొందే అవకాశం ఉంటుందని తెలిపారు. క్యాన్సర్ నివారణకు అందుబాటులో ఉన్న టీకాలు, వైద్య పరీక్షల గురించి ప్రతి మహిళ తెలుసుకోవాలని సూచించారు. ముఖ్యంగా గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నివారణకు ఉపయోగపడే (హెచ్.పీ.వీ)టీకాలను అర్హులైన వారు వైద్యుల సలహా మేరకు వేయించుకోవాలని కోరారు.మహిళలు తమ ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం చేయకుండా క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని, క్యాన్సర్ లక్షణాలు కనిపించిన వెంటనే వైద్యులను సంప్రదించాలని ఎమ్మెల్యే సంజీవరెడ్డి సూచించారు.

కృష్ణాపూర్‌లో 33 మందికి చేయూత పింఛన్ల ధ్రువీకరణ పత్రాల పంపిణీ

సర్పంచ్ మల్దొడ్డి శశికళ తుకారాం.

- వికలాంగులు, వితంతువులకు ఇంటింటికీ వెళ్లి పత్రాల అందజేత

కల్వర్, నవంబర్ 17, ప్రజాజ్యోతి:

కల్వర్ మండలం కృష్ణాపూర్ గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన చేయూత పింఛన్ల ధ్రువీకరణ పత్రాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి సహకారంతో గ్రామంలో 33 మందికి చేయూత పింఛన్లు, ఆరుగురికి ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు అందజేసినట్లు స్థానిక నాయకులు తెలిపారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మల్దొడ్డి శశికళ, తుకారాం తదితరులు వికలాంగులు, వితంతువుల ఇళ్లకు స్వయంగా వెళ్లి పింఛన్ల ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. లబ్ధిదారులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నాలుగో వార్డు సభ్యురాలు మిద్దెల అక్షలతో పాటు కాంగ్రెస్ నాయకులు, ఉప సర్పంచ్, పాలకవర్గ సభ్యులు, పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.పింఛన్ల ధ్రువీకరణ పత్రాలు అందుకున్న లబ్ధిదారులు రాష్ట్ర ప్రభుత్వానికి,



స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డికి, గ్రామ సర్పంచ్ మల్దొడ్డి శశికళ, తుకారాం, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, పాలకవర్గ సభ్యులు, పంచాయతీ కార్యదర్శి, సంబంధిత అధికారులకు



కృతజ్ఞతలు తెలిపారు.

వరి ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి

- రైతులను దళారుల పాలు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

- వరి కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన మాజీ మంత్రి హరీష్ రావు, మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి



కల్వర్ /నిజాంపేట్., నవంబర్ 17, ప్రజాజ్యోతి:

రైతులు కష్టపడి పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం సకాలంలో కొనుగోలు చేయకుండా నిర్లక్ష్యం చేస్తోందని, దీంతో రైతులు దళారులను ఆశ్రయించి నష్టపోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు విమర్శించారు. ధాన్యం కొనుగోళ్లను ప్రభుత్వం తక్షణమే వేగవంతం చేసి రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. నిజాంపేట్ మండల కేంద్రంలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు, నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రంలో ధాన్యం విక్రయానికి ఎదురుచూస్తున్న రైతులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం హరీష్ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు. ఒకవైపు సాగుకు సరిపడా విద్యుత్, సాగునీరు అందక రైతులు ఇబ్బందులు పడుతుంటే, మరోవైపు కష్టపడి పండించిన పంటను కూడా సకాలంలో కొనుగోలు చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వం ధాన్యం కొనుగోళ్లలో నిర్లక్ష్యం



వహించడం వల్ల రైతులు దళారులను ఆశ్రయించాల్సి వస్తోందని, రైతుల అవసరాన్ని ఆసరాగా చేసుకొని దళారులు తక్కువ ధరలకు ధాన్యం కొనుగోలు చేస్తున్నారని తెలిపారు. అధిక తరుగుల పేరుతో రైతులను మరింత నష్టపరుస్తున్నారని పేర్కొన్నారు. రైతు పంట పండించడం ఎంత ముఖ్యమో, ఆ పంటకు గిట్టుబాటు ధర కల్పించి కొనుగోలు చేయడం కూడా ప్రభుత్వ బాధ్యతేనని అన్నారు. రైతులు పండించిన ప్రతి ధాన్యపు గింజను కొనుగోలు చేయాలని, కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన సిబ్బంది, గన్నీ సంచులు, రవాణా సదుపాయాలు కల్పించి కొనుగోళ్ల ప్రక్రియను వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు. రైతులను దళారుల దయాదాక్షిణ్యాలకు వదిలేయకుండా ప్రభుత్వం వెంటనే స్పందించాలని కోరారు.రైతుల కష్టాలు తెలిసిన పాలన కావాలని, రైతుల కన్నీళ్లు తుడిచే ప్రభుత్వం రావాలని బీఆర్ఎస్ నాయకులు ఈ సందర్భంగా పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్, అందోల్ మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్, రాష్ట్ర కార్పొరేషన్ మాజీ చైర్మన్లు ఎర్రోళ్ల శ్రీనివాస్, బిక్షపతి, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు,





సర్పంచులు, ఉపసర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

శ్రీలక్ష్మి అనంతశయన స్వామిని దర్శించుకున్న

- మాజీ మంత్రి హరీశ్‌రావు

- సంజీవరావుపేటలో ఆలయ పునర్నిర్మాణం,

గజస్తంభ ప్రతిష్ఠ మహోత్సవంలో పాల్గొన్న ప్రముఖులు











కల్హేర్, నవంబర్ 17, ప్రజాజ్యోతి:

నారాయణఖేడ్ మండలం సంజీవరావుపేట గ్రామంలోని శ్రీలక్ష్మి అనంతశయన స్వామి ఆలయ పునర్నిర్మాణం, గజస్తంభ ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ మహోత్సవానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు, నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి హాజరయ్యారు.ఆలయానికి చేరుకున్న ప్రముఖులకు గ్రామ ప్రజలు, భక్తులు ఘన స్వాగతం పలికారు. అనంతరం శ్రీలక్ష్మి అనంతశయన స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, నారాయణఖేడ్ నియోజకవర్గం సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, సిరిసంపదలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.అత్యంత భక్తిశ్రద్ధలతో చేపట్టిన ఆలయ పునర్నిర్మాణం, గజస్తంభ ప్రతిష్ఠ మహోత్సవంలో పాల్గొనడం సంతోషంగా ఉందని నాయకులు పేర్కొన్నారు. ఈ మహోత్సవంతో సంజీవరావుపేట గ్రామంలో ఆధ్యాత్మిక సందడి నెలకొనగా, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.ఈ కార్యక్రమంలో సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్, అందోల్ మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్, రాష్ట్ర కార్పొరేషన్ల మాజీ చైర్మన్లు ఎర్రోళ్ల శ్రీనివాస్, బిక్షపతి, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు, సర్పంచులు, ఉపసర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమానికి పెద్దపీట.. కొత్తగా 584 మందికి పింఛన్లు

రాయికోడ్ నవంబర్ 17 (ప్రజాజ్యోతి):

అర్హులైన పేదలకు సంక్షేమ పథకాల ఫలాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. మంగళవారం మునిపల్లిలోని ఎస్ఆర్ఆర్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో రాయికోడ్ మండలానికి మంజూరైన 584 నూతన పింఛన్ల మంజూరు పత్రాలను మంత్రి తన చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు. రాయికోడ్ మండలానికి మొత్తం 584 నూతన పింఛన్లు మంజూరు కాగా,వాటిలో 437 వృద్ధాప్య పింఛన్లు, 82 దివ్యాంగుల పింఛన్లు, 58 ఒంటరి మహిళల పింఛన్లు, 7 గీత కార్మికుల పింఛన్లు ఉన్నాయి.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. వృద్ధులు, దివ్యాం గులు, ఒంటరి మహిళలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు.మండలానికి పెద్ద సంఖ్యలో నూతన పింఛన్లు మంజూరు కావడంతో లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారు. తమకు పింఛన్లు మంజూరు చేసిన ప్రభుత్వానికి, మంత్రి దామోదర్ రాజనర్సింహకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు, నూతన పింఛన్ల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



